

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
బుధవారం 10 సెప్టెంబర్ 2025 - పేజీలు 8





# డేటా చౌర్యం.. నేరం కదా శ్యామ్..

- సొంత పబ్లిసిటీ కోసం శ్యామ్ ఇన్స్టిట్యూషన్స్‌కు సంబంధంలేని మహిళల వివరాలతో నీకేమి సంబంధం...
- అద్దెకు ర్యాంకులు కొంటూ.. రూ.లక్షలు ఖర్చుపెట్టి ప్రకటనలు ఇస్తావా...
- మంత్రి నారా లోకేష్ శాఖతో చెలగాటమాడితే.. కటకటాలు తప్పవేమో..?

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

డేటా చౌర్యం.. నేరం కదా శ్యామ్. ఈ విధంగా గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డేటా స్కాం జరిగిందంటూ జరిగిన రచ్చ తెలియంది కాదు. అప్పటి ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించింది. ఇప్పుడు విద్యా శాఖలో శ్యామ్ ఇన్స్టిట్యూషన్స్ వారు తమ తప్పుడు ప్రచారం కోసం.. దొంగ దారిలో తెచ్చుకున్న కోచింగ్ టెండర్లను బిల్లులు చేసుకునేందుకు డేటా చోర్యానికి తెగబడుతున్నారు. అద్దెకు ర్యాంకులు కొంటూ రూ.లక్షలు ఖర్చుపెట్టి ప్రకటనలు చేసుకుంటున్నారు. ఈ విధమైన వ్యవహారాన్ని నిశితంగా పరిశీలించిన నేటి దినపత్రిక సూర్య కేస్ స్టడీలో బహిర్గతమైన నిజాలు ఎన్నో ఉన్న వాటిలో కొన్నింటిని పాఠకుల ముందుకు తీసుకొచ్చాం.







## డేటా.. ఫోటో.. స్కోర్ కార్డు ఎందుకు ఇవ్వాలి..

కడప జిల్లాలో ప్రొద్దుటూరు బీసీ బి కేటగిరీకి చెందిన ఒక అమ్మాయికి (ప్రైవసీ కోసం పేరు చెప్పడం లేదు) ఆన్లైన్ కోచింగ్ ఇవ్వలేదు ప్రైవేట్ కోచింగ్ సెంటర్ లో ఆమె కోచింగ్ తీసుకొని జాబ్ సాధించింది కానీ ఆమెకు పదే పదే కాల్ చేసి ఫోటో, స్కోర్ కార్డ్ అడుగుతున్నారు. ఈ అమ్మాయి కలెక్టర్‌కి కూడా పిర్యాదు చేసింది. ఈ విషయం పై ఎలాంటి స్పందన లేదు.




# రోగులకు సేవ అదృష్టంగా భావించాలి

- వైద్యుల నిబద్ధతతో పని చేయాలి
- ప్రిస్క్రిప్షన్ లో అన్ని వివరాలు ఉండాలి
- కార్పొరేట్ కు దీటుగా జీజీహెచ్ అభివృద్ధి
- గుంటూరు ప్రభుత్వాస్పత్రిని ఆకస్మింగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** రోగులకు మందులు ఎన్ని రోజులకు వాడుకోవాలనే విషయం ఓపీపై స్పష్టంగా రాయకపోతే ఎలా అని తూర్పు ఎమ్మెల్యే నజీర్ అన్నారు. ప్రభుత్వ వైద్యాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన పలు వివరాలను అడిగి తెలుసుకుని సమస్యలను పరిష్కరించాల్సిందిగా సూచించిన ఆయన మాట్లాడారు. ఔషధం ఎక్కువ మోతాదులో తీసుకుంటే సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి కదా ? రోగులను సేవ చేసే అదృష్టం వైద్యులకు మాత్రమే ఉంటుంది. వైద్య వృత్తిని బాధ్యతగా చేయాలి, అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. నగరంలోని గుంటూరు ప్రభుత్వాస్పత్రిని మంగళవారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ మిగతా 3వ పేజీలో

# తురకపాలెంలో ఎన్‌సిడిసి బృందం

- తురకపాలెం గ్రామంలో ఆరోగ్య పరిస్థితులను పరిశీలన
- గ్రామంలో అసాధారణ మరణాలపై కారణాల విశ్లేషణ, నియంత్రణ చర్యల సమీక్ష
- డాక్టర్ ఏ.సిరి ఆధ్వర్యంలోని రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ
- మెలియోడోసిస్ ధృవీకరించబడిన ఇద్దరు అనుమానిత లక్షణాలు వున్న ఐదుగురి ఆరోగ్యం స్థిరంగా వుంది.
- జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామీణ మండలం తురకపాలెం గ్రామాన్ని జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం (ఎన్సీడీసీ) ఆధ్వర్యంలో వైద్య నిపుణుల బృందం మంగళవారం సందర్శించి, ఇన్ఫెక్షన్ కారణాలను విశ్లేషించి చేపట్టిన నియంత్రణ చర్యలను సమీక్షించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తెలిపారు. జాతీయ వ్యాధుల నియంత్రణ కేంద్రం (ఎన్సీడీసీ) సంయుక్త సంచాలకులు డాక్టర్ హేమలత, డాక్టర్ ప్రవీణ్ నిపుణుల బృందం గ్రామంలోని ఆరోగ్య పరిస్తితిని పర్యవేక్షిస్తూ అసాధారణ మరణాల కారణాలను పరిశీలిస్తున్నారన్నారు. ఇంటింటికి నిర్వహించిన సర్వేలో సేకరించిన రక్త నమూనాలో అసాధారణ ఫలితాలు వచ్చిన వారికి గ్రామంలోని వైద్య శిబిరంలో చికిత్సలు అందించడంతో పాటు మందులు సూచనలు ఇవ్వడం జరిగిందని అవసరమైన వారికి అధునాతన స్కాన్ల కోసం జీజీహెచ్ రిఫర్ చేస్తున్నారన్నారు. గుంటూరు మెడికల్ కళాశాల ఎస్ పి యం బృందం, ప్రైవేట్ ఆసుపత్రుల సంక్రమణ వ్యాధి నిపుణులతో కలిసి కేసు పీట్లు పరిశీలిస్తూ మరణాల కారణాలను నిర్ధారించే ప్రక్రియను ప్రారంభించారన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్లు మిగతా 3వ పేజీలో

# విద్య, వృత్తి శిక్షణతోనే.. మహిళా సాధికారత






**గుంటూరు మేజర్ న్యూస్ :** మిషన్ శక్తి సంకల్ప్‌లో భాగంగా, ఉన్నత విద్య, వృత్తి శిక్షణ నైపుణ్యాభివృద్ధి చొరవ ద్వారా మహిళల సాధికారత అనే అంశముపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, గుంటూరులో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ వుమెన్ నందు డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సు ట్రైనింగ్ ను అందించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా శ్రీకృష్ణయ్య ,సర్కిల్ ఇన్స్పెక్టర్, పిఎస్ కళాశాల విద్యార్థులలో డ్రగ్స్, సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి అంశాలపై మరియు బాలికలు ఫోన్లు వాడుకలో పాటించవలసిన అప్రమత్తత గూర్చి అవగాహన కలిగించారు. శ్రీమతి శైలజ బాయ్ ఏడి సర్వీసెస్ ,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ మాట్లాడుతూ విద్య కేవలం సర్టిఫికెట్లకే పరిమితం కాకూడదని పిల్లల్లో శారీరిక మానసిక పరిపాకతను పర్సనాలిటీ డెవలప్మెంట్ కు వారు పెట్టుకునే లక్షణాలను సాధించడానికి ఎలా ఉపయోగించుకోవాలో తెలిపారు. ఎల్ సి పి ఓ వాసంతి ఇకడ మాట్లాడుతూ ప్రీ మారిటల్ కౌన్సిలింగ్, వివాహ వ్యవస్థ దానికి సంబంధించిన చట్టాలు గూర్చి అవగాహన కలిగించారు. శ్రీ వి సి హెచ్ ప్రసన్నకుమార్ గారు అడిషనల్ డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ మాట్లాడుతూ పిల్లలకు ప్లేస్మెంట్ ఆపర్చునిటీస్, అలా నైపుణ్యాల్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలి, మరి రెస్యూమ్ తయారీ యొక్క ఆవశ్యకత, స్కిల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వం వారు నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ఏమేమి అవకాశాలు కల్పిస్తున్నారు. స్కిల్ డెవలప్మెంట్ వారి వెబ్ పోర్టల్ గురించి, ఏఐ టెక్నాలజీ గురించి, నైపుణ్యం వల్ల పనిలో నాణ్యత ఎలా మెరుగుపరుచుకోవచ్చు అనే అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.కె.పద్మ అడ్వకేట్ లీగల్ మిగతా 3వ పేజీలో

## గుంటూరు బ్రడిపేటలోని గురవయ్య జూనియర్ కళాశాలలో HIB /AIDS నివారణ అవగాహన కార్యక్రమం




**ఈపూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ గుంటూరు జిల్లా, కొత్తపేట మహిళా మండలి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో IEC క్యాంపెయిన్ గురవయ్య జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు లకు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన నిర్వహించడం జరిగింది. కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017,A RT మందులు ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన. కార్యక్రమంలలో గురవయ్య జూనియర్ కళాశాల కాలేజ్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, కొత్తపేట మహిళా మండలి ప్రాజెక్టు మేనేజర్ సురేంద్ర, ఔట్రీచ్ వర్కర్స్ రాణి, రమణ,ఉష విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఏ.ఎస్ కళాశాలకు విరాళం అందజేత



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :**

పెనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాల పూర్వ విద్యార్ధి ఔదార్యం చాటుకున్నారు, తాను చదువుకున్న కళాశాల అభివృద్ధిలో తాను భాగస్వామి కావాలని కళాశాల పూర్వ విద్యార్థి నల్లమోతు వెంకట రత్తయ్య కళాశాలకు 5 లక్షల రూపాయలు విరాళాన్ని అందజేశారు. మంగళవారం కళాశాల పాలకవర్గం అధ్యక్షులు కాళహస్తి సత్యనారాయణ కు ఈ విరాళన్ని అందించారు. ఈ సందర్బంగా కాళహస్తి సత్యనారాయణ మాట్లాడుతూ , కాకుమాను గ్రామ వాస్తవ్యులు. వారు పెదనందిపాడు ఆర్ట్స్ & సైన్స్ కళాశాల లో విద్యార్థిగా ఇంటర్మీడియట్ నుంచి బి.కామ్ వరకు కష్టపడి చదివినారని వారికి కళాశాల మీద ఎంతో మమకారము. ఈ విరాళం అందించారని ఆయనను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మండాది చలపతి రావు, జాయింట్ సెక్రటరీ నర్రా బాల కృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వి. రాఘవయ్య , పిజికల్ డైరెక్టర్ పాతూరి శ్రీనివాస్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## 2వ పిఆర్సిని వెంటనే ప్రకటించాలి

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ఎస్ టి యు సత్తెనపల్లి ఏరియా సమావేశం పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిథిగా ఫ్యాప్టో చైర్మన్, ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ తక్షణమే 12వ పిఆర్సి, 30% ఐ ఆర్, పెండింగ్ డిఏలు, ఉద్యోగస్తులకు రావాల్సిన ఎరియర్స్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని తెలియజేశారు. ఎస్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎస్ఎం సుభాని సి పీ ఎస్ ను రద్దు చేయాలని, అసెస్మెంట్ బుక్స్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ఏరియా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రైతు ఆత్మహత్యకు కూటమి ప్రభుత్వమే కారణం డా. గజ్జల

**– రైతులకు పార్టీల రంగు అంటించొద్దు**











**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మాదల రైతు ఆత్మహత్యకు కూటమి ప్రభుత్వమే కారణమని సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి అన్నారు. అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే శంకర్రావుతో కలిసి సత్తెనపల్లి ఆర్డీవో కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూ రైతులను కూటమి ప్రభుత్వం రోడ్డున పడేసిందని,రైతుల ఆత్మహత్యలకు కూటమి ప్రభుత్వమే కారణమన్నారు. రైతులకు సకాలంలో యూరియా అందించటంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని,గతంలో హైటెక్ సిటీ ఇప్పుడేమో క్వాంటం అంటున్నాడు చంద్రబాబు అన్నారు. రైతులకు పార్టీల రంగు అంటించవద్దని హితవు పలికారు. రైతులు ఏ పార్టీ వారైనా రైతుగా గుర్తించాలన్నారు. రెడ్ బుక్ పాలను పక్కనపెట్టి,రైతులపై ధ్యాస పెట్టాలని సూచించారు.రైతుల ఆత్మహత్యలను ఆపాలని,రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు సకాలంలో అందించారని తెలిపారు. వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా నష్టపరిహారాన్ని అందించారని పండించిన పంటకు గిట్టుబాటు ధరను గత వైసిపి ప్రభుత్వం కల్పించిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమైందని, రైతుల పట్ల పార్టీల వ్యత్యాసం చూడకుండా వారికి న్యాయం చేయాలని వారికి అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ, వార్డు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత వైకాపా తప్పుడు ప్రచారం సృష్టి మాత్రమే : మక్కెన

**గతానికి కంటే అధికంగా రైతులకు అందుబాటులో నిల్వలు : మక్కెన**

**కూటమి ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలనే జగన్ కుట్రలు : మక్కెన**



**వినుకొండ మేజర్ న్యూస్ :**



రాష్ట్రంలో, వినుకొండ నియోజకవర్గంలో యూరియా కొరత కేవలం వైకాపా కుట్ర మాత్రమే అని మండిపడ్డారు మాజీ ఎమ్మెల్యే, జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు. వైకాపా ప్రభుత్వం ఉన్న గతానికి మించిన రీతిలో యూరియా నిల్వలు రైతులకు అందుబాటులో ఉంచినా కేవలం కూటమి ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలన్న ఏకైక లక్ష్యంతో విషప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే పట్టుకుని వినుకొండలో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు మొసలికన్నీళ్లతో రాజకీయం చేస్తున్నారన్నారు. ఇకనైనా రైతులు వాస్తవాలు గమనించాలంటూ గణాంకాలతో సహా యూరియా వివరాలు వెల్లడించారు మక్కెన. మంగళవార ం ఈ మేరకు మీడియాతో మాట్లాడుతూ బొల్లా, వైకాపా నేతల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తా రు. వైసీపీ పాలనలో 2022–23 ఖరీఫ్ సీజన్ లో పల్నాడు జిల్లాకు 1761 మెట్రిక్ టన్నులు అంటే 3,90,800 పైచిలుకు బస్తాలు, 2023–24లో 4,76,00 బస్తాలు మాత్రమే ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 2024–25లో 5.30లక్షల బస్తాల యూరియా పంపిణీ చేశామని, 2025–26కి గాను ఇప్పటివరకు 6.73 లక్షల బస్తాలు పల్నాడు జిల్లాలో సరఫరా చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు మరో 75 వేల బస్తాల యూరియా రావడానికి సిద్ధంగా ఉందన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే వైకాపా వాళ్లు ధర్నాలు, రాస్తారోకోలు ఎందుకో అర్థం కావడం లేదు. మాజీ ఎమ్మెల్యే బొల్లా శావల్యాపురం మండలానికి 20టన్నులే ఇచ్చారని మాట్లాడుతున్నారని, కానీ అక్కడికి ఇప్పటివరకు 272 టన్నులు అంటే 6 వేల బస్తాలు ఇవ్వడం జరిగిందన్నారు. బొల్లా స్వగ్రామం వేల్పూరుకు 2900 బస్తాలు ఇచ్చామన్నారు. ఆయన సొంతూరులో ఎన్ని బస్తాల యూరియా ఇచ్చారో తెలుసుకోకుండా అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బొల్లా స్వగ్రామానికి 130 టన్నులు ఇచ్చామని, ప్రతి రైతు పేరు, ఫోన్ నెంబర్ నమోదై ఉందని, కావాలంటే ఎవరైనా వచ్చి పరిశీలన చేసుకోవచ్చని పేర్కొన్నారు. సొసైటీల ద్వారా పంపిణీ చేస్తున్నారని, ఎక్కడా అలజడులు లేవన్నారు. ఎక్కడా పైసా అవినీతికి, బ్లాక్ మార్కెట్‌కు ఆస్కా రం లేకుండా యూరియా పంపిణీ జరుగుతోందన్న మక్కెన వాళ్ల ఆరోపణలకు ఆధారాలు ఉంటే చూపాలని సవాల్ విసిరారు. తెల్లారిలేస్తే లోకేష్, పవన్, చంద్రబాబు, రెడ్‌బుక్ రాజ్యాంగం అన్నగావుకేకలు మాని వాస్తవంలోకి వస్తే వైకాపా వాళ్లకు కూడా అన్నీ అర్థమవుతాయని హితవు పలికారు. రైతుల సంక్షేమం, పథకాలు, రాయితీలపై వైకాపా అయిదేళ్లు, కూటమి 14 నెలల పాల నపై ఎప్పుడూ చర్చకు సిద్ధంగా ఉంటామన్నారు. తెల్లబర్లీ, నల్లబర్లీ, మిర్చి, మామిడి, కందులు, మొక్కజొన్నలు ఇలా అనేక పంటల్ని ప్రభుత్వమే మద్దతుధరలకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఇటీవల చరిత్రలో ఎప్పుడూ లేని రీతిలో ఆగస్ట్ నెలలోనే నాగార్జున సాగర్ నిండిందని, అందుకు తగినట్లే ప్రభుత్వం రైతులకు విత్తనాలు, ఎరువులు అన్నీ సకాలంలో అందుబాటులో ఉంచిందన్నారు. ఈ వాస్తవాల్ని కప్పిపుచ్చి, కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ అయిన విషయం జీర్ణించు కోలేక కడుపుమంటతో వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాల్ని ప్రతిఒక్కరు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శావల్యాపురం సొసైటీ చైర్మన్ గడిపూడి విశ్వనాథం,సొసైటీ చైర్మన్ పెసల వెంకటనారాయణ, బొల్లాపల్లి మండలం పార్టీ అధ్యక్షులు హనుమాన్ నాయక్, వినుకొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాలింగ రాజు, నరేంద్ర పాల్గొన్నారు.

# నిడమర్రు లో రూ.2.50 లక్షల విలువైన 40 కోళ్లు మాయం

**– కాపలాదారునిపై దాడి చేసి మరీ కోళ్లను దొంగిలించిన గుర్తు తెలియని దుండగులు**

**– పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఇంటికి కన్నాలు వేసే వారు తాళం వేసి ఉన్న ఇంట్లో చొరబడే వారు దారి దోపిడీ గాళ్లు బ్యాంకులను, ఏటీఎంలను రాబరీ చేసే వారు ఇలా ఎన్నో రకాల దొంగతనాలను చూశాం. కానీ అక్కడ మాత్రం వెరైటీ దొంగలు ఎంట్రీ ఇచ్చారు. ఏకంగా కోళ్లను ఎత్తుకోపోయే వారు తమ హస్తలాఘవంతో చోరకళను ప్రదర్శించారు. ఈ ఘటనపై మంగళగిరి రూరల్ పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టి కోళ్ల దొంగలను పట్టుకునే పనిలో నిమగ్నం అయ్యారు. సేకరించిన వివరాల మేరకు... మంగళగిరి రూరల్ స్టేషన్ పరిధి లోని నిడమర్రు కు చెందిన మండెపూడి లాజరు , కృష్ణ అనే వారు గత కొన్నేళ్లుగా కోళ్లను పెంచుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల ఏడవ తేదీ ఆదివారం రాత్రి మండెపూడి లాజర్ కు చెందిన కోళ్ల షెడ్డులోకి గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి కాపలాదారుని సైతం కత్తితో గాయపర్చి సుమారు రూ. 1.25లక్షల విలువైన 18 కోళ్లను దొంగిలించుకుని పారిపోయారు. దీంతో బాధితుడు లాజర్ మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో మరుసటి రోజు రాత్రి అనగా ఈనెల ఎనిమిదో తేదీ సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు నిడమర్రు కు చెందిన కృష్ణ కోళ్ల షెడ్డులోకి ప్రవేశించి సుమారు రూ. 1.25లక్షల విలువైన 22 కోళ్లను దొంగిలించుకుని పారిపోయారు. వరుసగా రెండు రోజుల్లో సుమారు రూ. 2.50 లక్షల విలువైన 40 కోళ్లు దొంగతనానికి గురి అయ్యాయి.

**కోళ్ల చోరీకి ప్రత్యేక రెక్కీ...**

కాగా నిడమర్రు లో కోళ్లను చోరీ చేసేందుకు వచ్చిన గుర్తు తెలియని దుండగుల ముఠా పకడ్బందీగా వ్యవహరించినట్టుగా తెలుస్తోంది. రాబరీలు చేసేందుకు గ్యాంగులు వ్యవహరించినట్టుగానే రెక్కి నిర్వహించి మరీ కోళ్లను చోరీలకు పాల్పడినట్టుగా అనుమానిస్తున్నారు. దొంగతనానికి ముందు ద్విచక్ర వాహనాలపై కోళ్లను పెంచుతున్న ప్రాంతాల్లో సంచరించిన ముఠా రెక్కీ నిర్వహించి వరుసగా రెండు రోజులు రాత్రివేళల్లో 40కోళ్లను ఎత్తుకెళ్లినట్టుగా తెలుస్తోంది.

**కోళ్ల కోసం అంత శ్రమా..?**

అయితే దేశీ కోళ్లు గ్రామీణ ప్రాంతాల్లో పెంచుకోవడం సహజమే. పల్లెల్లో ఆహారం కోసం తిరిగే ఇంటి కోళ్లను పిల్లులు ఎత్తుకెళ్లడం సాధారణంగా వింటుంటాం. కానీ ఇక్కడ పెంచుతున్న కోళ్లకు స్పెషాలిటీ ఉన్నట్టుగా తెలుస్తోంది. అందుకే ఈ ముఠా రెక్కివేసి మరీ చోరీ చేసినట్టుగా అనుమానిస్తున్నారు. కోళ్ల స్పెషాలిటీ ఏంటంటే సంక్రాంతి పందెం రాయుళ్ల కోసం పెంచుతున్నట్టుగా తెలుస్తోంది. సినిమాల్లో చూపించిన విధంగా కోళ్లకు ఇచ్చే దాణా అంతా కూడా ప్రత్యేకంగా ఉంటుందని సమాచారం. జీడిపప్పు, బాదం పిస్తా, కోడిగుడ్డు వంటి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని ఇచ్చి ఈ కోళ్లను పెంచుతుంటారని తెలుస్తోంది. వీటిని సంక్రాంతి సమయంలో జరిగే కోడి పందాల కోసం విక్రయించేందుకు సిద్ధం చేస్తున్నట్టుగా సమాచారం. ఇందులో భాగంగానే పందెం కోళ్లను పెంచి పోషించేందుకు కేర్ తీసుకునే యజమానుల వద్ద కొనేందుకు ఆసక్తి చూపుతుంటారు పందెం కాసేవాళ్లు. ఈ కోళ్ల కోసం ప్రృతేకంగా చొరవ తీసుకుని వాటి బలిష్టంగా పెంచితేనే మార్కెట్లో ధర పలుకుతుందని యజమానులు కూడా భావిస్తుంటారు. తమ కోళ్లను చోరీ చేసిన నిందితుల కోసం రాత్రి వేళ తాము కూడా ప్రత్యేక పహారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# యూరియా కొరత ఎక్కడుందో చెప్పండి

- నిర్దిష్టత లేకుండా విమర్శలు చేయడమే జగన్ పని
- సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని ప్రజలే అంటున్నారు
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



రైలుపేటలో రూ.23.80 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

**గుంటూరు, మేజర్ న్యూస్ :** 'రాష్ట్రంలో యూరియా కొరత ఎక్కడా లేదనీ గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నజీర్ అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అడిగిన వెంటనే కేంద్ర ప్రభుత్వం 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే పంపించిందని ,అసలు సమస్య లేకుండానే జగన్ విమర్శలు చేస్తున్నారనీ దుయ్యబట్టారు. అందుకే వైసీపీని పనికిమాలిన పార్టీ అంటున్నారు అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక రైలుపేటలో రూ.23.80 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రైలుపేట ప్రాంతంలో స్థానిక కూటమి నేతల సహకారంతో శాంతిభద్రతలు కాపాడేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేవలం ఏడాది కాలంలో సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశామని, అందుకే ప్రజలు నిండు మనసుతో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తు న్నారని చెప్పారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లతో మహిళల ఆర్థిక ప్రగతికి చేయూతని చ్చామని అన్నారు. తాజాగా స్త్రీశక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణంతో మహిళల ఆనందానికి అవధుల్లేవని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రథమ ప్రాధాన్యమిస్తూనే అభివృద్ధిలో రాష్ట్రాన్ని నంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి ప్రాంతంలో ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోతురాజు సమత, డివిజన్ అధ్యక్షులు మండవ శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ పోతురాజు చంద్ర, సుబ్రహ్మణ్యం, ఫిరోజ్, బాజీ మాస్టర్, జీజ, గంటా కిరణ్, మహేష్, దుర్గ, అనిల్, కొనకళ్ళ సత్యం, వేదాంతం శ్రీనివాస్, పద్మావతి, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు సేవ అదృష్టంగా భావించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. తొలుత ఓపీ కేంద్రం వద్దకు వెళ్లి అక్కడ రోగులను పలకరించారు. ఎక్కడ నుంచి వచ్చారు? అనారోగ్యం సమస్యలేంటి? ఆస్పత్రిలో వైద్యసేవలు సక్రమంగా అందుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మందులు ఇచ్చే గది వద్దకు వెళ్లి ప్రిస్క్రిప్షన్ ను పరిశీలించారు. మందులు ఎన్ని రోజులకు వినియోగించాలనే విషయం లేకపోవడంతో సంబంధిత వైద్యులను పిలిచి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు చేరువ చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1500 కోట్లతో రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యశాలల అభివృద్ధి చేపట్టారని చెప్పారు. జీజీహెచ్ లో ప్రతి రోజూ మూడు వేలకుపైగా ఓపీ ఉంటుందని, ప్రతి విభాగాన్ని పటిష్టం చేస్తున్నామని తెలిపారు. రోగులకు మంచి వైద్యమందేలా ప్రతినిత్యం కృషి చేస్తున్నామన్నారు. ఆయన వెంట అధికారులు వైద్యులు నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ మార్గదర్శకాలపై అవగాహన సదస్సు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** యువజన సర్వీసుల శాఖ - గుంటూరు, యువజన సర్వీసుల ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాలతో గుంటూరు వారి ఆధ్వర్యములో హైస్కూల్, కొరిటెపాడు, గుంటూరు నందు విద్యార్థులకు వ్యక్తిత్వ మార్గదర్శకాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. కమీషనర్, ఆదేశాల మేరకు యువజన సర్వీసుల ఎస్ ఆర్ ఎమ్. ఓరియంటల్ వికాసము యస్.లలిత, ప్రధాన ఉపాధ్యాయులు, ఎస్ఆర్ఎం .ఓరియంటల్ హైస్కూల్, వారి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. గుంటూరు, కార్యక్రమానికి 365 మోటివేషనల్ స్పీకర్, గుంటూరు వికాసము, తెలియజేస్తూ, నైపుణ్యాలను జీవితములో కౌన్సిలింగ్ ట్రైనర్ . వీర రాఘవరావు, వారు మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిత్వ మార్గదర్శకాలు మరియు నాయకత్వ లక్షణాల విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి అభివృద్ధి చేసుకుంటూ, గురించి కావలసిన ఒక ప్రణాళిక ప్రకారం కృషి చేస్తే వారు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని తెలుపుతూ, వారిలోని సృజనా శక్తిని మేల్కొల్పి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకొనవలెనని తెలియజేసినారు. కార్యక్రమములో బి.రాధిక, మేనేజర్, యువజన సర్వీసుల గుంటూరు విద్యార్థులకు కెరీర్ ప్లానింగ్ గురించి వివరిస్తూ సక్సెస్ పొందటానికి ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకుని ప్రణాళిక ప్రకారం చదువుకోవడం ద్వారా జీవితములో సక్సెస్ అవుతారని, భవిష్యత్తులో గొప్ప ఉద్యోగ అవకాశములు పొందుతారని తెలిపినారు., కార్యక్రమములో మల్లీశ్వరీ, జూనియర్ వి.సాయి సాత్విక్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. ఉపాధి కార్యాలయ సిబ్బంది, అసిస్టెంట్, స్టెప్, గుంటూరు, మెడికేర్ ముఖ్యకార్యనిర్వహణాధికారి, స్టెప్- స్వశక్తి- గుంటూరు లు పాల్గొన్నారు.

# డేటా చౌర్యం.. నేరం కదా శ్యామ్..!!




▸▸ మొదటి పేజీ తరువాయి

### ర్యాంకులు కొని.. రూ.10 లక్షలతో ప్రకటనలు..

ఇక అనంతపురం జిల్లా ధర్మవరం కి చెందిన అమ్మాయి జిల్లా ఫస్ట్ వచ్చింది. ఈమె కూడా ఆన్లైన్ కోచింగ్ తీసుకోలేదు కానీ ఈమె డీటెయిల్స్ వేరే కోచింగ్ సెంటర్ వారు పబ్లిసిటీ చేస్తుంటే ఆ డేటా తస్కరించి ఏకంగా ప్రముఖ దినపత్రికలో 10 లక్షల రూపాయలు వెచ్చించి మాకే ఫస్ట్ ర్యాంక్ అని అడ్వర్టైజ్మెంట్ ఇచ్చారు శ్యామ్ కోచింగ్ సెంటర్ వారు.

### డేటా ఇవ్వాల్సిందే అని వాగ్వివాదం..

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు చెందిన ఎస్ జి టి పోస్టుకు చెందిన అమ్మాయికి కూడా కాల్ చేసి ఫోటో , స్కోర్ కార్డ్ అడిగారు ఆ సమయం లో మొబైల్ వారి అన్న దగ్గర ఉంది మా అమ్మాయి కోచింగ్ ఎక్కడ తీసుకోలేదు అన్నప్పుడికీ మేము గవర్నమెంట్ ద్వారా మీకు ఇచ్చాము మీరు కంపల్సరీ గా డిటైల్స్ ఇవ్వాల్సిందే అన్నారు చివరకు వాగ్వాదం జరిగి మీకు భవిష్యత్ లో గ్రూప్ 2 కోర్సు ఫ్రీగా ఇస్తాం దయచేసి డీటెయిల్స్ ఇవ్వండి అని వేడుకున్నారు.

### సన్నాహాలు..

శ్యామ్ ఇన్స్టిట్యూషన్స్.. తప్పుడు ప్రకటనలు.. ప్రచారాలతో నిరుద్యోగులను మోసం చేయడం పట్ల ఇప్పటికే పలువురు అభ్యర్థులు విద్యార్థి సంఘాలను ఆశ్రయించారు. రాష్ట్రస్థాయిలో చక్రం తిప్పే శ్యామ్ భరతం పట్టేందుకు రాష్ట్రస్థాయి ఉద్యమాన్ని నిర్మించేందుకు విద్యార్థి సంఘాలు సన్నాహాలు చేశాయి. రేపో మాపో విద్యార్థి సంఘాలు రోడ్లపై కొచ్చి ఆందోళనలు చేసే అవకాశం లేకపోలేదు.




### మంత్రి నారా లోకేష్ శాఖతో చెలగాటమాడితే కటకటాలు తప్పవు..

మంత్రి నారా లోకేష్ తో అంత ఈజీగా ఉండదు అని బోగట్ట. మరి అలాంటి మంత్రి నారా లోకేష్ సొంత శాఖతో చెలగాటమాడితే కటకటాలు తప్పవని విద్యావేత్తలు మేధావులు అంటున్నారు. శ్యామ్ తన స్వార్థ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వ ప్రతిష్టను భ్రష్టు పట్టిస్తున్న రాష్ట్రస్థాయి అధికారులు మేనేజ్ చేస్తున్నట్లు తెలిసింది. విషయం నారా లోకేష్ వరకు పోతే శ్యామ్ కేల్ ఖతం.

### రాష్ట్రస్థాయి ఉద్యమానికి విద్యార్థి సంఘాలు

## వ్యక్తిగతంగా హెచ్ఐవి స్థితినిఅంచనా వేసుకొనే క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** జిల్లా లోని పాఠశాలలు, కళాశాల తోపాటు గ్రామాలలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రూపొందించిన వ్యక్తిగతంగా హెచ్ఐవి అంచనా వేసుకొనే క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగింది. కార్యక్రమంలో లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.రవి ముఖ్య అతిథిగా పాల్గొనారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. బి.రవి మాట్లాడుతూ జిల్లా లో రెండు నెలల పాటు (ఆగస్టు 12 తేదీన నుంచి అక్టోబర్ 12 వ తేదీ వరకు) ఇంటెన్సిఫైడ్ ఐఈసి క్యాంపెయిన్ (హెచ్ఐవి/ఎయిడ్స్ మరియు డ్రగ్ డి అడిక్షన్) కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కొరకు రూపొందించిన హెచ్ఐవి రిస్క్ ఇన్ మినిట్స్ క్యూర్ కోడ్ స్టిక్కర్ ఆవిష్కరణ చేస్తున్నామని, ఈ క్యూర్ కోడ్ స్టిక్కర్ స్కాన్ చేయగానే హెచ్ఐవి/ఎయిడ్స్ కు సంబంధించిన 14 ప్రశ్నలు వస్తాయని, ఆ ప్రశ్నల ద్వారా ప్రతి ఒక్కరు హెచ్ఐవి పరీక్ష ఎంతవరకు అవసరమో తెలుసుకోవచ్చని తెలిపారు. తద్వారా వ్యక్తిగత హెచ్ఐవి యొక్క రిస్క్ ని అంచనా తెలుసుకొని పరీక్ష చేయించుకోవాలని చెప్పడం జరిగింది. ఈ క్యూర్ కోడ్ స్టిక్కర్ జిల్లాలోని స్కూల్స్, జూనియర్, డిగ్రీ కళాశాలలో వద్ద అంటించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసి ఎయిడ్స్, టిబి అధికారి డాక్టర్ మురళి కృష్ణ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సిబ్బంది పి పి టి సి టి కౌన్సిలర్ జ్యోతి, అమరావతి ఐ సి టి సి కౌన్సిలర్ సురేష్ బాబు మరియు టార్గెటెడ్ ఎన్జీవోస్ ప్రాజెక్ట్ మేనేజర్లు, లింక్ వర్కర్ స్కీమ్ జోనల్ సూపర్ వైజర్ విశ్వేశ్వర రావు పాల్గొన్నారు.

## విద్య, వృత్తి శిక్షణతోనే మహిళా సాధికారత

(మొదటి పేజీ తరువాయి)

కౌన్సిలర్ డొమెస్టిక్ వయోలెన్సు సెల్లు ద్వారా ప్రభుత్వం వారు నుంచి సేవలు జెండా అవేర్నెస్, టోల్ ఫ్రీ నెంబర్లు గుర్చి అవగాహన కల్పించారు. కె.శాంతిభూషణ గోపి, సెంటర్ అడ్మినిస్ట్రేటర్ వన్ స్టాప్ సెంటర్, మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్లో అందించు ,5 రకాల సేవలు గుర్చి పిల్లలకి అవగాహన కలిగించారు. టి.శ్రీవాణి డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పిల్లలకు కావాల్సిన అన్ని రకాల మద్దతులు గైడెన్స్ మిషన్ శక్తి ద్వారా, మిగతా డిపార్ట్మెంట్ల ద్వారా తెలియజేశారు. సి బాక్స్ గురించి అవగాహన కలిగించారు. శ్రీమతి పి పి జె ప్రసూన, జిల్లా మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శిశు సంక్షేమ-ాధికారత అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ఎప్పుడూ తమకు అండగా ఉంటుందని పిల్లలు తమ కాళ్ళ తాము నిలబడాలని, వ్యక్తిత్వపరంగా ఉన్నతంగా ఎదగాలని, అందరికీ ఆదర్శంగా నిలవాలని తెలిపారు. డాక్టర్ వి.ఆర్ జ్యోత్స్నకుమారి ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇలాంటి ట్రైనింగ్ కార్యక్రమాలు పిల్లలకు బాగా ఉపయోగపడతాయని, ప్రతి అవకాశాన్ని కూడా అందిపుచ్చుకొని పిల్లలు ఉన్నతంగా ఎదగాలని నలుగురికి ఉపాధి కల్పించే దిశగా తమను తాము చక్కగా రూపొందించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కామర్స్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి బి.సుధాకర్ రెడ్డి, కామర్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## తురకపాలెంలో ఎన్సిడిసి బృందం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామంలో ఐఐసి కార్యక్రమాల ద్వారా వ్యక్తిగత పరిశుభ్రత, చుట్టుపక్కల శుభ్రత, భద్రమైన ఆహార అలవాట్లపై గ్రామస్తులకు నిరంతరం విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారన్నారు. డాక్టర్ ఏ.సిరి ఆధ్వర్యంలోని రాష్ట్ర స్థాయి నిపుణుల కమిటీ గ్రామంలోని ఆరోగ్య పరిస్థితులను క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారన్నారు. అదే విధంగా అసాధారణ మరణాల కారణాలను పలు రాష్ట్రాల వైద్య ఆరోగ్య అధికారులు విశ్లేషిస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమాలను పరిశీలిస్తున్నారన్నారు. గ్రామంలో ఎపిడెమిక్ కంట్రోల్ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ రెస్పాన్స్ టీములు ఇంటింటికి వెళ్ళి ప్రజల ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారన్నారు. గ్రామంలో ఆగస్టు 31 వ తేదీ నుండి సెప్టెంబర్ 9 వ తేదీ వరకు నిర్వహించిన వైద్య శిబిరంలో 415 రక్త నమూనాలు సేకరించి పరీక్షలకు పంపించారన్నారు. గ్రామంలో ఆగస్టు 21వ తేదీ నుండి ఈనెల 7 వరకు మొత్తం 7 కేసులు (2 మెలియోడోసిస్ ధృవీకరించబడి, 5 అనుమానిత) నమోదు అయ్యాయి. వీరిలో 6 మంది జీజీహెచ్ లో, ఒకరు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ప్రస్తుతం వీరందరి ఆరోగ్యం నిలకడగా వుందని తెలిపారు. జిల్లా పంచాయితీ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో 21 మంది సిబ్బంది (స్వీపర్లు, పర్యవేక్షకులు. మలేరియా శాఖ సిబ్బంది) తో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సుమారు 2 కి.మీ. రహదారులు శుద్ధపరచి చెత్తను తొలగించారని, కాలువలలో పూడిక తీసి శుభ్రపరచారని. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేక శుభ్రత పనులు జరిగాయని, మలేరియా శాఖ ద్వారా గ్రామమంతా ఫాగింగ్ జరుగుతుందన్నారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఆధ్వర్యంలో గ్రామంలో 4,000 లీటర్ల సామర్థ్యం గల 28 ట్యాంకర్లు, 12,000 లీటర్ల సామర్థ్యం గల 5 ట్యాంకర్ల ద్వార త్రాగునీటిని సరఫరా చేస్తున్నారని, అదనంగా 650 వాటర్ బబుల్స్ గ్రామస్తులకు పంపిణీ చేస్తున్నారన్నారు. గ్రామంలో సోమవారం రాత్రి భోజనం 3,103 మందికి మంగళవారం ఉదయం అల్పాహారం 3,264 మందికి, మధ్యాహ్న భోజనం 3,261 మందికి అందించడం జరిగిందన్నారు.

# సాంబశివరావుపేటలోని ఉమేన్స్ డిగ్రీ కళాశాలలో HIB /AIDS నివారణ అవగాహన కార్యక్రమము




**ఈపూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ గుంటూరు జిల్లా , కొత్తపేట మహిళా మండలి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో IEC క్యాంపెయిన్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థినీలకు హెచ్.ఐ.వి/ ఎయిడ్స్‌పై అవగాహన నిర్వహించడం జరిగింది . కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి/ ఎయిడ్స్ ఏక్ట్ 2017,ART మందులు ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన.

కార్యక్రమంలో ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. వి.ఆర్. జ్యోత్స్న కుమారి, ప్రోగ్రాం ఆఫీసర్ NSS యూనిట్ డా. డి.ధాత్రి కుమారి ప్రోగ్రాం ఆఫీసర్ NSS యూనిట్ శ్రీమతి కె. సుబ్బ రత్నమ్మ, జిజిహెచ్ ఏ ఆర్ టి కౌన్సిలర్ దేవిడ్సన్, కొత్తపేట మహిళా మండలి ప్రాజెక్టు మేనేజర్ సురేంద్ర, ఔట్రీచ్ వర్కర్స్ బాబురావు, శ్యామల, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సు





**నూజెండ్ల మేజర్ న్యూస్ :** ఇనవోలు మరియు పెద్దవరం గ్రామాల్లో పొగాకు ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం, పంట మార్పిడి కార్యక్రమం మరియు యూరియా విడిగా వేయడంపై అవగాహన నూజెండ్ల మండలంలోని ఇనవోలు మరియు పెద్దవరం గ్రామాల్లో ఈరోజు పంట మార్పిడి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నూజెండ్ల వ్యవసాయ అధికారి అంజనేయులు నాయక్ పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా పండించగలిగే పంటలపై రైతులు దృష్టి సారించాలని, దీని ద్వారా భూమి ఉత్పాదకత పెరగడమే కాక, మార్కెట్ మార్పులకు తగిన విధంగా రైతులు తాము సాగుచేసే పంటలను మార్చుకోవచ్చని తెలిపారు. ఆయా ప్రాంతాల శక్తికి అనుగుణంగా మిరప, మొక్కజొన్న, పెసర, కందులు, మినుము వంటి పంటల సాగు చేయాలని సూచించారు. అలాగే పంటలలో ఎరువుల సమర్థవంతమైన వాడకం మీద కూడా రైతులకు వివరించారు. ముఖ్యంగా యూరియాను విడిగా మూడు విడతలుగా వేయడం (Split Doses) వల్ల మొక్కలకు అవసరమైన సమయంలో పోషకాలు అందిపోవడంతో పాటు, పంట ఉత్పాదకత కూడా పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందిస్తున్న సాంకేతిక సూచనలు, నూతన పద్ధతులు మరియు ప్రోత్సాహక పథకాలు గురించి కూడా తెలియజేయబడింది. పంట మార్పిడి కి ఆసక్తి చూపుతున్న రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు మరియు సాంకేతిక సహాయం అందించేందుకు మండల వ్యవసాయ కార్యాలయం సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి యూరియా వాడకంపై ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, లోకల్ లీడర్లు మరియు రైతులు పాల్గొన్నారు. అంజనేయులు నాయక్ మండల వ్యవసాయ అధికారి నూజెండ్ల మండలం పాల్గొన్నారు.

# బోధి పాఠశాలలో ఘనంగా ఇన్వెస్టిచర్ కార్యక్రమం

**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**




పిడుగురాళ్ల మండలం తుమ్మల చెరువు గ్రామంలోని బోధి పాఠశాలలో ఇన్వెస్టిచర్ కార్యక్రమాన్ని మంగళవారం ఎంతో ఉత్సాహంగా, శ్రద్ధగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధి పాఠశాల చైర్మన్ భాస్కర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ ద్వారా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. శాలువాలు, బ్యాడ్జ్‌లు అందజేసి గౌరవాభివందనాలు చేశారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం కూడా కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ప్రేరణనిచ్చేలా ముందుండి నిర్వహించారు. పాఠశాల క్యాబినెట్ సభ్యులకు శాలువాలు, బ్యాడ్జ్‌లు అందజేసి వారికి నాయకత్వ బాధ్యతలు అప్పగించారు. విద్యార్థులు వారిని అభినందించి, భవిష్యత్తులో ఉత్తమ నాయకులుగా ఎదగాలని శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథి చైర్మన్ భాస్కర్ రెడ్డి విద్యార్థులను ఉత్సాహపరిచేలా మాట్లాడుతూ, క్రమశిక్షణతో ముందడుగు వేయాలని, టీమ్‌వర్క్‌ను అలవాటు చేసుకోవాలని, సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు మంచి అనుభవాన్ని అందించిందని, భవిష్యత్ నాయకత్వానికి ఇది ఉపయోగకరంగా మారిందని తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించి, సమాజానికి ఉపయోగపడే యువ నాయకులను తయారు చేయడంలో దోహదపడతాయి అని బోధి పాఠశాల కరస్పాండెంట్ సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# పోషక యాజమాన్యం చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చు





**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని పెదపాలెం, శృంగారపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ సునీత మాట్లాడుతూ రైతులు పంటలకు అవసరమయ్యే పోషకాల యాజమాన్యంలో జీవన ఎరువులు, నానో ఎరువులు ,పశువులు ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు ,ఉపయోగిస్తూ సమీకృత పోషక యాజమాన్యం చేపడితే నేల ఆరోగ్యంతో పాటుగా అధిక దిగులు సాధించవచ్చునని తెలియజేశారు. రసాయనిక ఎరువులపై ఆధారపడి పంటలు పండిస్తే. భూమి చౌడు సూక్ష్మ దాతుల లోపాల సమస్యలు ఎదురవుతాయని పేర్కొన్నారు. తెగుళ్ల చీడపెడల ను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సుడోమోనార్, ట్రైకోడెర్మా విరిడి ప్యాకెట్లు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా. వనరుల కేంద్రం ఏవో ఎం రాజ వంశి ,వెటర్నరీ డాక్టర్ సతీష్, ఏ. ఈ. ఓ లు ఎం. ఆదిలక్ష్మి ,ప్రజ్ఞాన్ బాబు ,వి ఏ ఏ లు కే. సుధీర్ ,టి, మంజుల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవాలను అందరి భాగస్వామ్యంతో అధికారికంగా నిర్వహించాలి

### – విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు

**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :**



శ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవానుని జయంత్రి యజ్ఞ మహోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అందరి సమక్షంలో ఘనంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పావులూరి హనుమంతరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హైదరాబాదు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ నందు అత్యంత వైభవంగా విశ్వ భగవాన్ జయంతి మహోత్సవాలను అధికారిగా నిర్వహించడంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారికంగా పాల్గొని ఘనంగా నిర్వహించడం జరిగేదని అనంతరం రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించేందుకు ఆదేశాలను జారీ చేయడం జరిగిన నేపథ్యంలో అప్పటినుండి ప్రభుత్వపరంగా ఎంతో ఘనంగా నిర్వహించాల్సిన శ్రీ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవాలను జయంతి ఉత్సవాలను నామమాత్రంగా నిర్వహించడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన కూటమి ప్రభుత్వ పాలనలో సెప్టెంబర్ 17 విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవాలను అధికారికంగా అన్ని జిల్లా కేంద్రాలలో అధికారులు ప్రజాప్రతినిధులు, స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజలు అందరి సమక్షంలో అందరి భాగస్వామ్యంతో అత్యంత ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని పావులూరి హనుమంతరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేలా బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ విశ్వబ్రాహ్మణుల యొక్క ప్రాధాన్యతను గుర్తించి విశ్వకర్మ జయంతి ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహించటం జరుగుతుందని అంతేకాకుండా కార్మికుల దినోత్సవం బదులు విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహిస్తూ విశ్వబ్రాహ్మణుల యొక్క ప్రాముఖ్యతను ప్రాధాన్యతను గుర్తించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా శ్రీ విశ్వకర్మ యోజన పథకం ద్వారా విశ్వబ్రాహ్మణులకు తోడ్పాటు అందించటం అభి నందనీయమని విశ్వబ్రాహ్మణులకు ఇంతటి ప్రాధాన్యత ను అందిస్తూ గౌరవిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో సెప్టెంబర్ 17న శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలను అధికారికంగా అందరి భాగస్వామ్యంతో ఘనంగా నిర్వ హించేలా ప్రత్యేక నిధులు కేటాయించేలా ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వానికి యావత్ విశ్వబ్రాహ్మణ సమాజం తరఫున పావులూరి విజ్ఞప్తి చేశారు.

అంతేకాకుండా శ్రీ విశ్వకర్మ భగవాన్ యొక్క ప్రాధాన్యతను గుర్తించి రాజధాని అమరావతి ప్రాంతంలో 100 అడుగుల విగ్ర హంతో పాటు ఐదు ఎకరాల ప్రత్యేక స్థలాన్ని కేటాయించి విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి అభ్యున్నతికి నూతన కూటమి ప్రభుత్వం తోడ్పాటు అందించాలని పావులూరు హనుమం తరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.


# జస్ట్ బేక్ నూతన కేక్ షోరూం ప్రారంభం

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

నగర పరిధిలో జస్ట్ బేక్ అనే ఆధునిక బేకరీ షోరూమ్‌ను కోటపాటి శ్రీనివాసరెడ్డి, సతీమణి కనకదుర్గ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యాపార వర్గాలు, పట్టణ ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రొప్రైటర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా 40 రకాల ప్రత్యేక కేకులు, 30 రకాల స్నాక్స్‌ను ఆకర్షణీయమైన కొత్త డిజైన్లతో తయారు చేసి అందించనున్నట్లు తెలిపారు. జస్ట్ బేక్ లో డిజైనర్ కేక్ ప్రత్యేకమైనదిగా మధుసూదన్ రెడ్డి తెలిపారు. ప్రతి సందర్భానికీ తగ్గట్టుగా ప్రత్యేక కేక్ డిజైన్లను ఆర్డర్ మేరకు సిద్ధం చేసే సదుపాయం కూడా కల్పిస్తున్నామని ఆయన వివరించారు. అలాగే వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన పదార్థాలతో తయారీ జరుగుతుందని, ఆధునిక బేకరీ ఉత్పత్తులు మంగళగిరి ప్రజలకు మరింత కొత్త రుచులను పరిచయం చేయబోతున్నామని పేర్కొన్నారు. దక్షిణ భారత దేశంలో 230 బ్రాంచ్ లు ఉన్నట్లు మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ వాసులు జస్ట్ బేక్ ప్రారంభం మంగళగిరిలో కొత్త రుచుల అనుభవాన్ని అందిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జస్ట్ బేక్ బ్రాంచ్ పార్ట్నర్ మన్నేటి రాధాకృష్ణ, జస్ట్ బేక్ కంపెనీ బిజినెస్ హెడ్ తాడి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# గురజాల ఆర్డీవో కార్యాలయన్ని ముట్టడించిన వైసిపి నాయకులు





**గురజాల, మేజర్ న్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి సూచనలతో గురజాల కేంద్రంలో ఉన్న ఆర్డీవో ఆఫీస్ వద్దకు అన్నదాత పోరు కార్యక్రమానికి వందలాదిగా వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొంత మేర పోలీసులకు, వైసిపి శ్రేణులకు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి, పోలీసు ఉన్నతాధికారులు ఎవరిని కూడా ఆర్డిఓ కార్యాలయంలోకి రాకుండా అడ్డగించారు. ఆర్డిఓ ఆఫీస్ ముందు వైసీపీ శ్రేణులు బైఠాయించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంటు పరిశీలకుడు మాజీ ఎమ్మెల్సీ గౌతంరెడ్డి ఆర్డిఓ ఆఫీస్ ఎదుట ధర్నాలో పాల్గొని ఆర్డిఓ అందుబాటులో లేకపోవడంతో ఏవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలో మెమొరాండం ఇవ్వాలంటే గెరిల్లా టైప్ పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్నారు. ఈ రోజు 5 కోట్ల మంది ప్రజానీకానికి అన్నం పెట్టేది రైతు అని, కానీ ఆ రైతునే బలి పశువును చేసే కార్యక్రమాన్ని ఈ కూటమి ప్రభుత్వం తీసుకుంది అని తెలిపారు. ఇవాళ 32 లక్షల ఎకరాల్లో వరి సాగు జరుగుతుంది, 31/2 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 58 వేల ఎకరాల్లో చెరకు పండుతా వుంది. ఇవే కాకుండా ఇతరత్రా పంటలలో ఎరువుల యూరియా అనేది కృత్రిమంగా కొరత సృష్టించి రైతులని ఇబ్బంది పెట్టే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. మొత్తంగా చూస్తే 1,76,500 పైచిలుకు టన్నుల యూరియా కావాల్సి ఉంది కానీ ప్రభుత్వం 50 లక్షల యూరియా మాత్రమే ఉంది సర్దుకోండి అని చెప్తున్న పరిస్థితి ఉంది. పిల్లవాడు గర్భంలో ఉన్నప్పుడు పౌష్టికాహారం సరిగా అందకపోతే ఏ రకంగా అంగవైకల్యంతో పుడతారో వరి ఏ పుకా పెరగాలంటే యూరియా కూడా అంతే అవసరం ఉంటుందని తెలిపారు. ఇవాళ 265 రూపాయలు వుండే యూరియా బస్తాని టిడిపికి సంబంధించిన వారు బ్లాక్ మార్కెట్లో 600 రూపాయలు అమ్ముతున్నారని ఏది ఏమైనా కిట్టుబాటు ధర లేక చిన్నా సన్న కారు రైతు చివరికి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులకి కావలసిన సకల సదుపాయాలు కల్పించాలని లేనిపక్షంలో రైతుల పక్షాన నిలబడి ఈ ఉద్యమం తీవ్రతరం చేస్తామని గౌతమ్ రెడ్డి హెచ్చరించారు.

# రూ.11.20 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

**మంగళగిరి,మేజర్ న్యూస్ :** మంగళగిరి – తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు బాధితులకు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను మంగళవారం టీడీపీ నాయకులు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి నగరంలోని పీఎంఏవై ఎన్టీఆర్ నగర్(టిడ్కో) A1 బ్లాక్ కు చెందిన కొల్లూరు రాజ్యలక్ష్మి కి మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 1.25 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ) ముంజురైంది. టీడీపీ నాయకులు బాధితురాలి ఇంటికి వెళ్లి కుటుంబం సభ్యులకు చెక్కు అందజేశారు. ఎల్వోసీ చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్,ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు వాసా పద్మావతి, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్,టీడీపీ నాయకులు , కొల్లి శ్రీనివాసరావు,ఉప్పు మహేష్,కాకి మల్లిఖార్జున రావు,పి. రామకృష్ణ,చెన్నపట్నం సత్య, అవ్వారు సుబ్బారావు, బిట్ర నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు మంగళవారం యర్రబాలెంలో



లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. చిమట వెంకటేష్ కు రూ. 3,56,300 /– మక్కే లక్ష్మీకి రూ. 1,38,788 విలువైన చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆకుల ఉమామహేశ్వరరావు, నీలం అంకారావు, ఆకుల పానకాలరావు, గడదాసు రంగారావు, సాలి నరేష్, మహమ్మద్ ఫిరోజ్ ఖాన్, కర్నాటి సత్యనారాయణ, తోట సురేష్, పంది శివ నాగ ప్రసాద్, మిరియాల సత్యనారాయణ, గోపయ్య తదితరులు పాల్గొన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న మంగళగిరి మండలం నవులూరుకు చెందిన కొత్తమాసు మౌనిక కు మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 5,00,000 /– విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్‌వోసీ) ముంజురైంది. టీడీపీ నాయకులు బాధితురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు మంజూరు పత్రాన్ని అందజేశారు. ఎల్వోసీ చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు, గుంటూరు పార్లమెంట్ యస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, కొత్త శ్రీనివాసరావు తదితరులు భాధిత కుటుంబానికి ఎల్వోసీ అందజేసిన వారిలో ఉన్నారు.

# ఏపీ రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల హరిదాసుకు సత్కారం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన బత్తుల హరిదాసును మంగళవారం మంగళగిరి పట్టణంలోని ఎమ్మెస్ఎస్ భవన్ టిడిపి కార్యాలయంలో పద్మశాలియ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ నందం అబద్దయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య, జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ, బత్తుల హరిదాసు అనుభవం, నిబద్ధత, సేవా భావం ఈ నియామకానికి దోహదపడిందన్నారు. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఆయన కృషి చేస్తారని మాకు విశ్వాసం ఉందన్నారు. టిడిపి ప్రభుత్వం ఎల్లప్పుడూ క్రమశిక్షణ, పనితీరు ఉన్న నాయకులను గుర్తించి బాధ్యతలు అప్పగిస్తుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎర్రగుంట్ల భాగ్య రావు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు, క్రోసూరి రాజశేఖర్,కట్టెపోగు రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఆకాంక్షించారు. సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు నిర్వహించిన సత్తెనపల్లి మండల కమిటీ, అనుబంధ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జ్ లతో నిర్వహించిన సమావేశం లో శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ పాల్గొని నూతనంగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. దార్శనికుడు, విజన్ లీడర్ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పాలనలో అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తెలియజేయాలని, పార్టీ పదవులు ఉన్న ప్రతి ఒక్కరూ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రానున్న సంస్థాగత ఎన్నికల్లో గెలుపునకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఒక ప్రణాళిక ప్రకారం గ్రామాల అభివృద్ధికి కృషి చేయండి

– సీఈఓ జ్యోతిబసు పిలుపు






**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధికి ఒక ప్రణాళికను రూపొందించుకొని అభివృద్ధి చేయాలని జిల్లా పరిషత్ సీఈవో జ్యోతిబసు తెలిపారు . జిల్లా పరిషత్ లోని సమావేశ మందిరంలో మంగళవారం ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన గ్రామ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు గ్రామాల్లో సొంతంగా నిధులు చేకూర్చుకునే విధానాన్ని పాటించాలన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అదేవిధంగా పన్నులు వసూలు విషయంలో జాగ్రత్త వహించాలని తెలిపారు. ఏ రూపంలో వస్తాయి వాటిని గ్రహించి నిబంధనలకు అనుగుణంగా వసూలు చేయాలన్నారు . వసూళ్లలో కొన్ని గ్రామాలు వెనకబడ్డాయని వాటిని సరిచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గుంటూరు పల్నాడు బాపట్ల జిల్లాలు చెందిన గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గర్భిణీస్త్రీలు పోషకాహారం తీసుకోవాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి గంగానమ్మపేట పట్టణ ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్ధములను తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన చిన్నారులకు జన్మనివ్వవచ్చుని వైద్యాధికారిణి డాక్టర్ దేవరపల్లి సుభాష్ రమాదేవి తెలిపారు. రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉన్న గర్భిణీలకు రక్తహీనతను నివారించుటకు తీసుకొనవలసిన ఆహార పదార్థములను గూర్చి వివరించారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రుల లోనే కాన్పు జరిగే విధంగా అందరూ మానసికంగా నిర్దేశించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఝాన్సీ, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# 242 మందికి కంటి పరీక్షలు

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** గ్రామంలోని 242 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు ఖుద్దుస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ ఖుద్దుస్ తెలిపారు. మంగళవారం ఉదయం కాకుమాను మండల పరిధిలోని కొమ్మూరు గ్రామం లో ఖుద్దుస్ ఫౌండేషన్ మరియు ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టూట్ ఆధ్వర్యంలో ఈ పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ పరీక్షల్లో కొంతమందికి ఆపరేషన్‌లు చేయాలని, వారికి ఉచితంగా ఆపరేషన్ లు చేయించనున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్ట్యూట్ సిబ్బంది, ఖుద్దుస్ ఫౌండేషన్ సభ్యులు నిజముద్దీన్, ఖాసీం, బుజ్జి, గౌస్, మాబుసుభాని, జాన్ సైదా, ఆదిలక్ష్మి, బుడా, సయ్యద్ జానీ, రహీం, సతీష్, బాషా, శ్రీనివాసరావు, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ భారత్ మిషన్ డైరెక్టర్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌లకు సత్కారం





**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛభారత్ మిషన్ రాష్ట్ర డైరెక్టర్ గా నియమితులైన ఆరుద్ర భూలక్ష్మి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన ఎండి ఇబ్రహీం ను మంగళవారం చేనేత నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, జిల్లా పద్మశాలిక సాధికారిక కమిటీ బట్టు సదానంద శాస్త్రి, జిల్లా కమిటీ సభ్యులు వంగర లక్ష్మయ్య, శివాలయం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జంజను వెంకట సుబ్బారావు, టిడిపి సాంస్కృతిక విభాగం నాయకులు పొట్లాబత్తుని లక్ష్మణరావు, నందం బాబురావు, ఎస్ఎల్ఎన్ గోల్డ్ స్మిత్ అసోసియేషన్ అధ్యక్షుడు గుంటి నాగరాజు, క్రోసూరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## రైతులు లేకుండా రైతు పోరు - టీడీపీ నాయకులు



**తెనాలి, మేజర్ న్యూస్ :** రైతులు లేకుండా రైతు పోరు అనే కార్యక్రమం నిర్వహించి ఆ పేరుతోనైనా ప్రజల్లోకి రావొచ్చనే అవకాశం కల్పించుకుని ఇస్త్రీ బట్టలు వేసుకుని రోడ్ షో చేయడం సిగ్గుచేటని టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్ ఎద్దేవా చేశారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహమ్మద్ ఖుద్దూస్,రైతు నేత ఈదర పూర్ణచంద్ మాట్లాడుతూ వైసిపి నిర్వహించిన అన్నదాత పోరు రాష్ట్ర రైతాంగాన్ని మభ్యపెట్టడానికేనని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆదరణ చూరగొనడాన్ని వైసీపీ జీర్ణించుకోలేకపోతున్నారు. ఆ పార్టీ తీరుపై పలు విమర్శలు చేశారు. సమావేశంలో రైతు నాయకులు కేసన కోటేశ్వరరావు,దేవినేని పాములు, తెనాలి పట్టణ తెలుగురైతు అధ్యక్షులు దేవినేని సురేష్, మంగమూరి హరి బాబు, జొన్నాదుల మహేష్,అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, మల్లవరపు విజయ్, గుమ్మడి ప్రసాద్, వెల్లంకి సాంబయ్య, పోతురాజు, ఆంజనేయులు, ముళ్ళపూడి వెంకట్, మైలా కోటేశ్వర రావు, జయరామ్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పలకలు పుస్తకాలు పంపిణీ



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** అంగన్వాడి చిన్నారులకు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలకలు పుస్తకాలు పంపిణీ చేశారు. మంగళవారం మధ్యాహ్నం పెద నందిపాడు 47వ అంగన్వాడీ కేంద్రంలో, కొత్త పాలెం ప్రాథమిక పాఠశాలలో దాత కమ్మ సాంబశివ రావు, కుమార్తె పి రూపశ్రీ, అల్లుడు సహకారంతో పి ఏ ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీర రాఘవయ్య చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఏం అనిత, ఐసీడిఎస్ సీడీపీఓ జి విజయలక్ష్మి, సూపర్ వైజర్ ఏండి జరీనా, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


### సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో
# ఘనంగా ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ వేడుకలు




**గుంటూరు,విద్య మేజర్ న్యూస్ :** ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ వేడుకలు శారదానికేతన్ లోని భవిత కేంద్రంలో సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంకి. సమగ్ర శిక్ష ఐఈ విభాగం జిల్లా కోఆర్డినేటర్. శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వయసు పెరిగిన కుర్చీలేని,నిలబడలేని, నడవలేని, చిన్నారులు, వెన్నుపూస వంకర్లు. చేతులు కాలు వంకర్లు,ఫుట్ డ్రాప్,రిస్ట్ డ్రాప్, మెడ ఒక పక్కకు బిగుసుకు పోవడం, కాళ్ళు ఒక దాని మీద మరొకటి మెలి వేసుకోవడం,మునివేళ్ళ మీద నడవడం, కండరాలుకీళ్లు బిగుసుకు పోవడం. లాంటి సమస్యలు కు ఫిజియోథెరపీ చికిత్సతో మంచి ఫలితాలు వస్తున్నాయని, నడవలేని చిన్నారులు నడవ గలుగుతున్నారని కోఆర్డినేటర్ శ్రీనివాసులు అన్నారు. జిల్లాలో వివిధ మండలంలోని సమగ్ర శిక్ష భవిత కేంద్రాల్లో సేవలందిస్తున్న ఫిజియోథెరపిస్టుల సేవలను కొనియాడారు.

ప్రత్యేక అవసరాలు కల చిన్నారులు మరొకరి మీదఆధారపడకుండా ,సమాజంలో అందరితో సమానంగా ఎదిగేలా. ఫిజియోథెరపీ చికిత్స ఎంతగానో ఉపయోగ పడుతున్నదని జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసులు అన్నారు. జిల్లాలో వివిధ మండలాలలో భవిత కేంద్రాల్లో సేవలందిస్తున్న ఫిజియోథెరపిస్టులు డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ ఎస్. బాల బ్రహ్మాచారి,డాక్టర్ శివ నాగమల్లేశ్వరరావు డాక్టర్ శిరీష,డాక్టర్ భూలక్ష్మి,డాక్టర్ పెద రాణి, ఐ ఇ ఆర్టి సువర్ణ, రాజేంద్ర అలాగే ప్రత్యేక అవసరాలు కాల పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చేనేత రక్షణకు ఈనెల 11న అధ్యయన యాత్ర ప్రారంభం




**మంగళగిరి,మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా చేనేత పరిశ్రమ రక్షణకు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో “చేనేత అధ్యయన యాత్ర” నిర్వహించనున్నారు. ఈ యాత్రను సెప్టెంబర్ 11వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు కృష్ణా జిల్లా పెడన పట్టణంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రారంభించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి బత్తురి మోహనరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ లు మాట్లాడుతూ చేనేత సహకార సంఘాలకు రాష్ట్రప్రభుత్వం చెల్లించవలసిన రిబేట్, యార్న్‌సబ్సిడీ, త్రిఫ్ట్ ఫండ్, పావలా వడ్డీ, మార్కెటింగ్ ఇన్సెంటివ్ బకాయిలు కలిపి రూ. 127.87 కోట్లు బకాయిగా ఉన్నాయని నేతలు తెలిపారు. వీటిని తక్షణమే విడుదల చేసి సహకార సంఘాలు,చేనేత కార్మికులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే చేనేత సహకార సంఘాల పాలకవర్గ ఎన్నికలు వెంటనే జరపాలని, మగ్గం ఉన్న ప్రతి నేతన్న కుటుంబానికి నేతన్న భరోసా పథకం ద్వారా సంవత్సరానికి రూ. 36వేలు ఇవ్వాలని కోరారు. చేనేత పరిశ్రమకు పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం చూపుతున్నాయి. మిల్లు యజమానులకు అనుకూల విధానాలు అమలు చేయడంతో నేతన్నలు తీవ్రమైన కష్టాలు పడుతున్నారు. ఆదాయం తగ్గిపోవడం, అప్పులు పెరగడం, ఆత్మహత్యలు, ఆకలి మరణాలు పెరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయింది. అందువల్లే సంఘటిత పోరాటం తప్ప మరే మార్గం లేదు” అని పేర్కొన్నారు.

చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వం తక్షణం పరిష్కరించవలసిన 24 ప్రధాన సమస్యలను నాయకులు జాబితా చేశారు. 2014–2024 వరకు పెండింగ్‌లో ఉన్న 127.87కోట్ల రూపాయల సబ్సిడీలు, రిబేట్, పావలావడ్డీ, త్రిఫ్ట్ ఫండ్, మార్కెటింగ్ ఇన్సెంటివ్‌లు విడుదల చేయాలి. చేనేత సహకార సంఘాలకు వెంటనే పాలకవర్గ ఎన్నికలు జరపాలి. 1985 చేనేత రిజర్వేషన్ యాక్టును కఠినంగా అమలు చేసి, పవర్‌లూమ్స్‌పై నియంత్రణ విధించాలి. చేనేతపై విధించిన జీఎస్టీ రద్దు చేయాలి. నేతన్న భరోసా పథకం ద్వారా 36 వేల రూపాయలు అందించాలిబీ ఇది ముగ్గు, ఉపవృత్తులు నేసేవారికి కూడా వర్తించాలి. ధర్మవరం పట్టణంలో ఎన్ఫోర్స్మెంట్ ఆఫీస్ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, దేవాలయాలు, ప్రభుత్వ ఉద్యోగుల కోసం చేనేత వస్త్రాలు తప్పనిసరి చేయాలి. జౌళి శాఖ నుండి చేనేతను వేరు చేసి ప్రత్యేకంగా రక్షించాలి. చేనేత బ్యాంకు ఏర్పాటుచేసి సబ్సిడీ రుణాలు ఇవ్వాలి. ఎగ్జిబిషన్లలో పవర్‌లూమ్ వస్త్రాల విక్రయాన్ని నిషేధించాలి. నాలుగు నెలలకొకసారి అఖిలపక్ష చర్చలు నిర్వహించాలి. రాష్ట్ర బడ్జెట్‌లో 2000 కోట్ల రూపాయలు కేటాయించాలి. ప్రతి కార్మికుడికి మూడు సెంట్ల ఇల్లు స్థలం, ఉచిత ఇల్లు, వర్క్‌షెడ్ కల్పించాలి. సిల్క్‌రాయితీని 2000 నుండి 3000 రూపాయలకు పెంచాలి. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందరికీ వర్తింపచేయాలి. ముద్ర రుణాలు సబ్సిడీతో ఇవ్వాలి. చేనేత మహిళలకు ప్రసూతి సమయంలో 6 నెలల పాటు నెలకు 5 వేల రూపాయలు ఇవ్వాలి. కడప జిల్లా మైలవరం, వెంకటగిరి భూసమీకరణ భూములపై చేనేత ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఆత్మహత్యలు చేసిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. కొత్త మాధవరం గ్రామంలో భూమి అన్యాక్రాంతం కేసుపై బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి. రంగులు, రసాయనాలు, నూలు 50% సబ్సిడీతో ఇవ్వాలి. చేనేత రక్షణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలి. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేనేత వస్త్రాల వినియోగం ప్రోత్సహించాలి. 50 ఏళ్లు నిండిన దంపతులకు చేనేత పెన్షన్ ఇవ్వాలి. ఈ అధ్యయన యాత్రలో చేనేత కార్మికులు, మాస్టర్ వీవర్స్, పార్టీలకు అతీతంగా పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గజవల్లి వెంకటకృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల గిరి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొడ్డు ఉమామహేశ్వరరావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి బండి నాగేంద్రరావు, పాల్గొన్నారు.

# ఆర్థిక,విద్యా రంగ సమస్యలపై రణభేరి జయప్రదం చేయండి





**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

మంగళవారం పల్నాడు జిల్లా నరసరావుపేటలో యుటిఎఫ్ కార్యాలయం వద్ద రణభేరి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి సర్వీసు రూల్సు సమస్యకు పరిష్కారం చూపడం లేదని బదిలీలు, ప్రమోషన్లు పూర్తయి మూడు నెలలు కావస్తున్నా ఉపాధ్యాయులు ఇంకా పాత స్థానాల్లో కొనసాగుతున్నారని, మూడు నెలలుగా మినిమం టైం స్కేలు టీచర్లకు జీతాలు లేకున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వాలు మారినా ప్రపంచబ్యాంక్ సాల్ట్ పథకం రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా 3వ వంతు ప్రైమరీ స్కూళ్లు ఇప్పటికే సింగిల్ టీచర్ స్కూళ్లుగా మారిపోయాయని, సగంపైన హైస్కూళ్లు సింగిల్ సబ్జెక్టు టీచరు స్కూళ్లుగా తయారయాయని తెలిపారు. హైస్కూళ్లలో పని చేయాల్సిన స్కూలు అసిస్టెంట్లు సర్ ప్లస్ పేరుతో క్లస్టరు టీచర్లుగా, ప్రైమరీ స్కూలు హెడ్మాస్టర్లుగా పనిచేయాల్సిన పరిస్థితులు కల్పించారని తెలిపారు నాణ్యమైన విద్యనందిస్తామని చెబుతూనే ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రైవేటుకు తరలిపోయేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారని,
విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ‘యోగాంధ్ర’, ‘మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్’ అంటూ బోధనకు ఆటంకం కలిగించే పని కావాలని చేస్తున్నారని విమర్శించారు. ‘ఎన్రోల్మెంట్ డ్రైవ్’కు పిలుపు ఇచ్చి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేయడం, అదే సమయంలో ట్రైనింగ్ పేరుతో ఉపాధ్యాయులను బడికి దూరం చేసారని, తద్వారా తల్లిదండ్రులకు, సమాజానికి ప్రభుత్వ బడి పట్ల నమ్మకం లేకుండా చేస్తున్నారని విమర్శించారు బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులను ఊపిరి అడకుండా చేస్తున్నారని విమర్శించారు ఆన్లైన్, అ–ప్లోడింగ్ కార్యక్రమంగా ‘విద్యాశక్తి’ కార్యక్రమాన్ని మార్చివేసి, స్వచ్ఛందం అంటూనే ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. పరీక్షల మూల్యాంకనాన్ని ఉపాధ్యాయులకే పరీక్షగా మార్చేసారన్నారు మరోవైపు ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయంగా ఇవ్వాల్సిన 12వ పి ఆర్ సి ఊసే లేదని, ఈ కాలంలో కనీసం ఒక్క డిఏ కూడా ఇవ్వకపోగా, వేలాది కోట్లుగా పేరుకుపోయి బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సిపిఎస్ రద్దు విషయం మాట్లాడక పోగా , కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 సైతం అమలు చేయడం లేదని తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక సమస్యలతో బాటు విద్యారంగ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధనపై కేంద్రీకరించే పరిస్థితులను కల్పించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు యుటియఫ్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులందరూ మద్దతు ఇవ్వవలసిందిగా కోరారు.

## పోలీసు ఆంక్షల నడుమ

# విజయవంతమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు ర్యాలీ





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా రెవెన్యూ డివిజన్ పరిధిలోని నరసరావుపేట, వినుకొండ మరియు చిలకలూరిపేట నియోజకవర్గాల పరిధిలోని రైతులు ఈరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రైతుల పక్షాన నిలబడి రైతు సమస్యలపై ప్రభుత్వానికి విన్నవించేందుకు నరసరావుపేట ఆర్డిఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున రైతులు పక్షాన నిలబడి రైతుల సమస్యల మీద శాంతియుతంగా ర్యాలీ ఏర్పాటు చేసుకొని ఆర్డీవో కి వినతి పత్రం ఇస్తామని మూడురోజుల క్రితం నుండి పోలీసు అధికారులకు అనుమతి కోసం లెటర్లు పంపించడం జరిగిందని మీరు శాంతియుతంగా ర్యాలీ చేసుకోండి అని వారు మౌఖికంగా అనుమతి ఇవ్వడం జరిగిందని అయితే రాత్రికి రాత్రి 11 గంటలకు మాకు నోటీసులు సర్వ్ చేసి మీరు ర్యాలీ చేయటానికి వీల్లేదు ర్యాలీలో పాల్గొనటానికి వీల్లేదని చెప్తున్నారని కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందని ఉద్దేశంతో మరియు రైతు ర్యాలీ విజయవంతం అయితే కూటమి ప్రభుత్వ గుట్టు రట్టు అవుతుందనే ఉద్దేశంతో చంద్రబాబు , లోకేష్‌లు ఇద్దరు కలిసి ఈ రైతు ర్యాలీని అడ్డుకోవడానికి ప్రయత్నం చేశారని అయినప్పటికీ రైతులు వెనుకాడకుండా పోలీసులకు భయపడకుండా మూడు నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగిందని యూరియాను రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు పల్నాడు జిల్లాలో 30 వేల టన్నుల యూరియాను ఇచ్చామని అధికారులు చెప్తున్నారని మీరు ఎవరికి ఎంత యూరియా ఇచ్చారు, ఏ గ్రామానికి ఎంత ఇచ్చారు అనేది లెక్క చెప్పగలరా రిజిస్టర్ మైంటైన్ చేస్తున్నారా అని ఈ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు సొసైటీలకు ఇచ్చి గ్రామాలకు యూరియా పంపించామని అధికారులు చెబుతున్నారు సొసైటీలకు ఇచ్చిన యూరియాని తెలుగుదేశం నాయకులు వాళ్ల ఇళ్లల్లో పెట్టుకున్నారని రైతులు యూ రియా కోసం వెళితే తెలుగుదేశం నాయకుల దగ్గరికి వెళ్లి సంతకం పెట్టించుకుని రా అని వెనక్కి పంపిస్తున్నారని గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతు భరోసా కేంద్రానికి ఫోను చేస్తే వాళ్లకు ఎంత కావాలో అంత ఎరువులు ఇచ్చి పంపించామని ఈరోజు మీరు ఆర్.బి.కె లను ఎందుకు నిర్వహించట్లేదని, సచివాలయాన్ని ఎందుకు నిర్వీర్యం చేశారని సూటిగా ప్రశ్నించారు యూరియా బ్లాక్ లో తరలి వెళ్లకపోతే అర్ధరాత్రి వేళల్లో పొందుగల చెక్ పోస్ట్ వద్ద పోలీసులు ఎందుకు చెకింగ్ లు చేస్తున్నారని ఎందుకు ఈ దుస్థితి వచ్చిందని ఎందుకు రైతులకు యూరియా సప్లై చేయలేకపోతున్నారని ప్రశ్నించారు? నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రివ్యూ పెట్టి అక్కడ నుంచే కేంద్రమంత్రి ఫోన్ చేసి 72000 టన్నుల యూరియా రాష్ట్రానికి శాంక్షన్ అయింది అని చెప్తున్నాడు. యూరియా కొరత లేకపోతే కేంద్రమంత్రికి ఎందుకు ఫోన్ చేశావు అని చంద్రబాబు నాయుడు ని సూటిగా ప్రశ్నించారు. యూరియా కొరత ఉంటేనే కదా కేంద్రమంత్రి కి ఫోన్ చేసి అడిగింది రైతులకు అబద్ధాలు చెబుతూ ఎందుకు మోసం చేస్తున్నారని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీద ఎందుకు నిందలు మోగుతున్నారని ప్రశ్నించారు. మీరు చెప్పేవన్నీ అబద్ధాలు, రైతుల్ని మోసం చేస్తున్నారని రైతుకి గిట్టుబాటు ధర లేదని ఈరోజు ఉల్లి రైతులు కూడా రాష్ట్రవ్యాప్తంగా రోడ్డెక్కి పరిస్థితి వచ్చిందని 200 కోట్ల పొగాకు కొనుగోలు చేస్తామని చెప్పి ఇప్పటికీ 90 కోట్ల మేరకే కొనుగోలు చేసిన ఈ ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకుకు ఇంతవరకు చెక్కులు కూడా మంజూరు చేయలేదని, రైతులని నానా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి పంటల భీమా కట్టి పంట నష్టం వచ్చిన రైతులకు 60 రోజుల్లో నష్టపరిహారాన్ని అందజేశారని ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చి రైతులకు మేలు చేశారని రైతుల ఉసురు పోసుకున్న ప్రభుత్వాలకు భవిష్యత్తు ఉండదని ఈ సందర్భంగా కుటుంబ ప్రభుత్వాన్ని హెచ్చరించారు రైతులు వినుకొండ నుంచి బ్లాక్ మార్కెట్లో యూరియాను కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి వచ్చిందని ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి రైతు సమస్యల మీద ఆర్డిఓ కి వినతి పత్రం ఇవ్వమని చెప్తే మా రైతులందరినీ బయట నిలబెట్టారని ,ఇక్కడ ఒక పార్టీ రైతు కాదు అన్ని పార్టీల రైతులు వచ్చారని ,ఈ రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో కమిట్మెంట్ అనేది లేదని, రైతులపై కూడా రెడ్ బుక్కు రాజ్యాంగాన్ని రుద్దమాకండి అని, రెడ్ బుక్కు రాజ్యాంగాన్ని అమలు చేయడం ఆపి ప్రజల పట్ల ,రైతుల పట్ల అంకితభావంతో కొనసాగించండి అని ఈ సందర్భంగా ఈ ప్రభుత్వాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలనాడు జిల్లా నరసరావుపేట రెవెన్యూ డివిజన్ నుంచి పెద్ద ఎత్తున రైతు నాయకులు రైతులు హాజరయ్యారు.

# బీసీలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

### – ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకరరావు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
2024 ఎన్నికల ముందు చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం, వెనుకబడిన తరగతులైన బీసీలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను వెంటనే అమలు పరచాలని,ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయం లో బీసీ నాయకులు–వివిధ కుల సంఘ నాయకులతో జరిగిన సమావేశంలో ఈనెల 12న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్లకు ర్యాలీగా వెళ్లి,బీసీల ఐదు ప్రధాన డిమాండ్లపై కలెక్టర్లకు మెమోరండం సమర్పించాలనే "రాష్ట్ర కమిటీ పిలుపు"ను జయప్రదం చేయాల్సిందిగా వారు అన్ని స్థాయిల సంఘ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో కేసన శంకరరావు మాట్లాడుతూ... అనాదిగా ఆదిపత్య పెత్తందారి సమాజంలో అణచివేత–పీడన–దోపిడీలకు గురవుతూ,అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న బీసీలకు ఎస్సీ,ఎస్టీల వలెనే"ప్రత్యేక రక్షణ చట్టం"తెస్తామని ఎన్నికల వాగ్దానం చేశారన్నారు. ఏడాదిన్నర గడుస్తున్నా,ఈ ప్రభుత్వం ఇంతవరకు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. అలాగే చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలు–నామినేటెడ్ పదవులు–నామినేషన్ వర్క్స్ లలో 34 శాతం రిజర్వేషన్లు అమలు జరుపుతామని మరో వాగ్దానం చేసి ఉన్నారన్నారు. వాస్తవంగా బీసీ సమాజం ఎస్సీ–ఎస్టీలకు వలెనే బీసీలకు కూడా తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లు అమలు జరపాలని కోరుకుంటున్నదన్నారు. ఏప్రిల్ తో స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగుస్తున్న వేళ, మూడు నెలల ముందే ఎన్నికలు నిర్వహిస్తామని ఎలక్షన్ కమిషన్ అంటున్నదన్నారు. కానీ ఇంతవరకు రాష్ట్రంలో కుల గణనను సమగ్రంగా నిర్వహించకుండా, స్థానిక ప్రాదేశిక నియోజక వర్గాల విభజన పూర్తి చేయకుండా,బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు ఎలా అమలు జరుపుతారని వారు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఏప్రిల్ తరువాత ఆరు నెలల లోపు కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలు జరిపే వీలున్నందున,ఈ లోపే రాష్ట్రవ్యాప్తంగా కులగణన జరిపి,ప్రాదేశిక నియోజక వర్గాల విభజన పూర్తి చేసి, బీసీలకు జనాభా దామాషా మేరకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలు జరపాలన్నారు. రాజ్యాంగ– న్యాయపర చిక్కులన్నింటినీ అధిగమించి, కూటమి ప్రభుత్వం తప్పక బీసీలకు స్థానిక సంస్థలలో జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలయ్యేలా చేసిన తరువాతే, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల జనాభా దామాషా మేరకు బీసీ సబ్ ప్లాన్ రూపొందించి,ఆ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించి, ప్రత్యేక నోడల్ ఏజెన్సీల ద్వారా సక్రమంగా నిధులు ఖర్చయ్యేలా చూసి,బీసీల సాధికారితకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర రాజధాని అమరావతి లో మహాత్మా జ్యోతిబాపూలే–సావిత్రిబాయి పూలేల స్మృతి వనాన్ని సకల సదుపాయాలతో,ప్రపంచంలోనే అద్భుత కళాఖండంగా,దేశం గర్వించే రీతిలో నిర్మాణం జరపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ 5 బీసీ సమాజ విజ్ఞాపనలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు జరపాలని శంకరరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ, ఈనెల 12న అన్ని జిల్లాలలో ర్యాలీగా కలెక్టరేట్లకు వెళ్లి, బీసీల ప్రధాన డిమాండ్లపై కలెక్టర్లకు మెమోరాండం సమర్పించాలని, ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు – కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈ సమావేశంలో కృష్ణ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి.శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల అనిల్, సీనియర్ బీసీ నాయకులు మద్దినేని శ్రీనివాసరావు, అన్నం శివరాఘవయ్య,బత్తుల వెంకటేశ్వరరావు, కోశాధికారి అన్నం పిన్నారావు, వీసం నాగేశ్వరరావు, వీసం కృష్ణమూర్తి,రఘునాధ బాబు,రాధాకృష్ణ, హేమంత్ కుమార్, ప్రసాద్, సూర్య, నాగార్జున,రాజేష్ పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న రోగికి లక్ష యాభై వేల రూపాయల ఎల్ఓసి అందజేత



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న తులసి బాజీ కి 1,50,000 విలువైన ఎల్ఓసిను మంగళవారం అందజేశారు. మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1,50,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ ఎల్ఓసి మంజూరు కాగా టిడిపి నాయకులు బాధితురాలు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసరనేని కృష్ణ ,యడ్ల సాయి కృష్ణ, పి.నాగేశ్వరరావు, కోటిపల్లి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో శానిటేషన్ డ్రైవ్



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు 12వ వార్డు కంభంపాలెంలో నిర్వహించిన శానిటేషన్ డ్రైవ్‌లో స్వయంగా పాల్గొని, ప్రజా సేవలో తన నిబద్ధతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన శానిటేషన్ వర్కర్స్‌తో కలిసి పనిచేస్తూ, సైడ్ కాలువల శుభ్రత మరియు వీధుల్లో ఫాగింగ్ వంటి పనులను చేపట్టారు. స్థానిక ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతను మెరుగుపరచడం కోసం ఈ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించినట్లు డాక్టర్ చదలవాడ తెలిపారు. కాలువల్లోని మురుగు, చెత్తను తొలగించి, వీధులను శుభ్రం చేయడం ద్వారా పరిసరాలను స్వచ్ఛంగా ఉంచేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బందితో ఆయన సమన్వయంగా పనిచేయడం స్థానికుల్లో ప్రశంసలు అందుకుంది."పరిశుభ్రత అనేది మనందరి బాధ్యత. స్వచ్ఛమైన వాతావరణం ఆరోగ్యకరమైన జీవనానికి ఆధారం. ఈ దిశగా మనం అందరం కలిసి పనిచేయాలి," అని డాక్టర్ చదలవాడ అన్నారు. ఈ కార్యక్రమం స్థానికుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచడంతో పాటు, ప్రజా ప్రతినిధిగా ఆయన చూపిన చొరవ సమాజంలో సానుకూల సందేశాన్ని అందించింది. స్థానిక నాయకులు, శానిటేషన్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి శానిటేషన్ డ్రైవ్‌లను కొనసాగించి, నరసరావుపేటను స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# రైతుకు అండగా వైసీపీనే : పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



**మాచర్ల మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రైతుల సంక్షోభంపై టిడిపి నేతల వైఖరిని వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తీవ్రంగా విమర్శించారు. రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ముఖ్యమంత్రిగా చంద్రబాబుకి, వ్యవసాయ మంత్రిగా అచ్చెన్నాయుడుకి ఏమాత్రం చీమకుట్టినట్లు కూడా లేదని ఆయన విమర్శించారు. రైతులు గంటల తరబడి క్యూలో నిలబడి యూరియా కోసం ఎదురు చూస్తుంటే, ఈ ముఖ్యమంత్రి ఏం చేస్తున్నాడ అని పిన్నెల్లి ఎద్దేవా చేశాడు అలాగే, పిన్నెల్లి మాట్లాడుతూ "వైసీపీ ఎల్లప్పుడూ రైతు పక్షానే నిలుస్తుంది. రైతు కష్టాన్ని అర్థం చేసుకుని అండగా ఉంటూ, సంక్షోభం నుంచి బయటపడేందుకు తగిన విధానాలు అమలు చేస్తుంది" అని స్పష్టం చేశారు. రైతుల కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధంచేసి, వారికి తోడుగా నిలిచే ఏకైక పార్టీ వైసీపీ మాత్రమేనని ఆయన హామీ ఇచ్చారు.

# తెలంగాణకు అక్రమముగ తరలిస్తున్న యూరియా పట్టివేత

**నరసరావుపేట మేజర్ న్యూస్:**
జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన యూరియా మానిటరింగ్ కమిటీలు జిల్లాలో విస్తృతంగ చేసిన తనిఖీల్లో అధికారులు యూరియా ను పట్టుకున్నారు. మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు నకరికల్లు మండల తహసీల్దార్, మండల వ్యవసాధికారి , అసిస్టెంట్ సబ్ ఇనస్పెక్టర్ అఫ్ పోలీస్ సంయుక్తంగా నకరికల్లు , త్రిపురాపురం గ్రామాల మధ్య జాతీయ రహదారి పై కుంకులగుంట గ్రామం నుంచి మంగాపురం తండా,త్రిపురారం మండల నల్గొండ జిల్లాకు ఆటో A P 24TA6247లో 20 బస్తాల యూరియాను సీజ్ చేశారు. అక్రమంగా తరలిస్తున్న రామావత్ లచ్చు , ఇస్లావత్ వెంకటరావు (డ్రైవర్) పై క్రిమినల్ కేసు , మండల వ్యవసాధికారి ఎరువుల నియంత్రణ చట్టం 1973 , 1985 క్లాజ్ 3 ప్రకారం , ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ 1955 సెక్షన్ 3 ప్రకారం ఎరువు ల ను తెలంగాణ రాష్ట్ర ము కు తరలించుట నేరం కాబట్టి సదరు యూరియా స్టాకును సీజ్ చేసి జిల్లా జాయింట్ కలెక్టర్ కోర్టులో 6ఏ కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు .సదరు వాహనం ను స్థానిక పోలీసు స్టేషన్ , సదరు నిందితుల పై క్రిమినల్ కేసు నమోదు చేయ వలసినది గా నెకరికల్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి ఆదేశాలు జారీ చేశారు.

# మాచర్లలో అనారోగ్యంతో ఉన్న కార్యకర్తను పరామర్శించిన : పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

**మాచర్ల మేజర్ న్యూస్ :**
పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణం 27వ వార్డు నివాసి భవనాసి రామ్మూర్తి కుమారుడు ప్రసాద్ రావు అనారోగ్యంతో ఉన్నారని తెలుసుకుని ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ అన్ని విధాలా సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారీ వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
త్వరగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి


# ఉన్నత విద్య వృత్తివిద్య నైపుణ్యత అభివృద్ధి పై అవగాహన సదస్సు




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** మిషన్ శక్తి సంకల్ప్‌లో భాగంగా, ఉన్నత విద్య వృత్తి శిక్షణ నైపుణ్యాభివృద్ధి చొరవ ద్వారా మహిళల సాధికారత అనే అంశము మీద, గుంటూరులో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ వుమెన్ కాలేజీలో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, సి ఐ కృష్ణయ్య కళాశాల విద్యార్థులలో డ్రగ్స్, సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వంటి అంశాలపై బాలికలు ఫోన్లు వాడుకలో పాటించవలసిన అప్రమత్తత గూర్చి అవగాహన కలిగించారు. శైలజ బాయ్ ఏడి సర్వీసెస్ ,ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ మాట్లాడుతూ విద్య కేవలం సర్టిఫికెట్లకే పరిమితం కాకూడదని పిల్లల్లో శారీరిక మానసిక పరిపాకతను పర్సనాలిటీ డెవలప్మెంట్‌కు వారు పెట్టుకునే లక్షణాలను సాధించడానికి ఎలా ఉపయోగించుకోవాలో తెలిపారు. ఎల్ సి పి ఓ వాసంతి మాట్లాడుతూ ప్రీ మారిటల్ కౌన్సిలింగ్, వివాహ వ్యవస్థ దానికి సంబంధించిన చట్టాలు గూర్చి అవగాహన కలిగించారు. వి సి హెచ్ ప్రసన్నకుమార్ అడిషనల్ డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ మాట్లాడుతూ పిల్లలకు ప్లేస్మెంట్ ఆపర్చునిటీస్, అలా నైపుణ్యాల్ని ఎలా అభివృద్ధి చేసుకోవాలి, మరి రెస్యూమ్ తయారీ ఆవశ్యకత, స్కిల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వం వారు నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ఏమేమి అవకాశాలు కల్పిస్తున్నారు. స్కిల్ డెవలప్మెంట్ వారి వెబ్ పోర్టల్ గురించి, ఏఐ టెక్నాలజీ గురించి, నైపుణ్యం వల్ల పనిలో నాణ్యత ఎలా మెరుగుపరుచుకోవచ్చు అనే అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. కే పద్మ అడ్వకేట్ లీగల్ కౌన్సిలర్ డొమెస్టిక్ వయోలెన్సు సెల్ ద్వారా ప్రభుత్వం వారు నుంచి సేవలు జెండా అవేర్నెస్, టోల్ ఫ్రీ నెంబర్లు గూర్చి అవగాహన కల్పించారు. కె శాంతిభూషణ గోపి ,సెంటర్ అడ్మినిస్ట్రేటర్ వన్ స్టాప్ సెంటర్, మాట్లాడుతూ వన్ స్టాప్ సెంటర్లో అందించు ,5 రకాల సేవలు గూర్చి పిల్లలకి అవగాహన కలిగించారు. టి శ్రీవాణి డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పిల్లలకు కావాల్సిన అన్ని రకాల మద్దతులు గైడెన్స్ మిషన్ శక్తి ద్వారా, మిగతా డిపార్ట్మెంట్ల ద్వారా తెలియజేశారు సి బాక్స్ గురించి అవగాహన కలిగించారు. పి పి జి ప్రసూన, జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శిశు సంక్షేమ సాధికారత అధికారి వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎప్పుడూ తమకు అండగా ఉంటుందని పిల్లలు తమ కాళ్ళ తాము నిలబడాలని, వ్యక్తిత్వపరంగా ఉన్నతంగా ఎదగాలని, అందరికీ ఆదర్శంగా నిలవాలని తెలిపారు. డాక్టర్ వి ఆర్ జోత్స్నకుమారి ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇలాంటి ట్రైనింగ్ కార్యక్రమాలు పిల్లలకు బాగా ఉపయోగపడతాయని, ప్రతి అవకాశాన్ని కూడా అందిపుచ్చుకొని పిల్లలు ఉన్నతంగా ఎదగాలని నలుగురికి ఉపాధి కల్పించే దిశగా తమను తాము చక్కగా రూపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం కామర్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి బి.సుధాకర్ రెడ్డి , కామర్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు విద్యార్థినులు హాజరయ్యారు

# రైతాంగాన్ని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం





**తెనాలి, మేజర్ న్యూస్ :** రైతాంగానికి సహకారం అందించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పలువురు వైసిపి నాయకులు ఆరోపించారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై తెనాలిలో మంగళవారం అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించారు. అకాల వర్షాలకి పంట దెబ్బతిని రైతన్నలు కుదేలవుతున్నప్పటికీ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. తొలుత స్థానిక దేవిచౌక్ నుండి ఎడ్లబండ్లపై తెనాలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త శివకుమార్ నేతృత్వంలో వైసిపి ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతరావు, లేళ్ళ అప్పిరెడ్డి , వైసిపి మహిళా నేతలు ఎన్ లక్ష్మీపార్వతి, యాంకర్ శ్యామల, పొన్నూరు, మంగళగిరి నియోజకవర్గం అంబటి మురళీకృష్ణ, డి వేమారెడ్డిలు, వైసిపి శ్రేణులు, రైతులు ప్రదర్శనగా సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకుని తహశీల్దారు గోపాలకృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతంగ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. మంత్రులకు పవన్ కళ్యాణ్ సినిమా టికెట్ల అమ్మకాల మీద ఉన్న శ్రద్ధ రైతులపై లేదని విమర్శించారు. అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ, రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న మీరు రైతులకు ఎరువులు కూడా ఇవ్వలేకపోతున్నారా అని మండిపడ్డారు. వైసిపి మహిళ నేత, యాంకర్ శ్యామల మాట్లాడుతూ కూటమినేతలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇటీవల ఏర్పడిన చంద్ర గ్రహణం మూడు గంటల్లో వీడినప్పటికీ ఏడాదిన్నర క్రితం రాష్ట్రానికి పట్టిన చంద్ర గ్రహణం ఇంకా విడిపోలేదని విమర్శించారు. ఇంకా మూడేళ్లు ఆ గ్రహణం రాష్ట్రానికి ఉంటుందని అన్నారు. రైతుల కడుపు కొట్టి కూటమి నేతలు కడుపు నింపుకుంటున్నారని, రైతులను మనిషిగా కూడా ఈ ప్రభుత్వం గుర్తించడం లేదని అన్నారు. నందమూరి లక్ష్మీపార్వతి, మంగళగిరి ఇన్చార్జ్ వేమారెడ్డి సైతం అన్నదాత పొరులో పాల్గొని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. అన్నదాత పోరులో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీలకు సబ్ కలెక్టర్ కార్యాలయానికి వస్తుండగా భారీకేడ్లను పోలీసులు ఏర్పాటు చేశారు. వినతిపత్రం ఇచ్చేందుకు పరిమిత సంఖ్యలో నాయకులు వెళ్లే విధంగా ఏర్పాట్లు చేశారు. అయితే భారీకేడ్లను పోలీసులను నెట్టుకుంటూ నాయకులు, కార్యకర్తలు ముందుకు వెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో కొందరు కిందపడ్డారు. కార్యక్రమంలో రైతులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారుల ఆకస్మిక దాడులు

**– రూ. 4.37లక్షల అపరాధ రుసుం వసూళ్లు**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
విద్యుత్ శాఖ విజిలెన్స్ విభాగం, సిఆర్డిఏ సర్కిల్ ఆపరేషన్ విభాగ పర్యవేక్షక ఇంజనీర్ ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళగిరి రూరల్ సెక్షన్ పరిధిలోని ఆత్మకూరు, చినకాకాని, చినవడ్లపూడి, కాజ, కొత్తపాలెం, నూతక్కి పెదవడ్లపూడి లో విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (విజిలెన్స్ )సిహెచ్ వెంకటేశ్వరరావు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జే సంజీవరావు మంగళవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. మండలంలో 34మంది అధికారులు, 102 మంది సిబ్బంది 34 బృందాలుగా ఏర్పడి 2641 సర్వీసులను తనిఖీ చేసినట్లు తెలిపారు. మీటరు లేకుండా నీరుగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఒకరికి రూ. 0.01 లక్షలు, మీటర్ ఉన్నప్పటికీ అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఒకరికి రూ. 0.20లక్షలు, అనుమతించిన కేటగిరి కాక ఇతర కేటగిరిలో విద్యుత్ వాడుకుంటున్న ఇద్దరికి రూ. 1.15లక్షలు, అనుమతించిన లోడు కంటే అదనంగా విద్యుత్తు వాడుతున్న 29 మందికి రూ. 3.01లక్షలు, మొత్తం కలిపి రూ. 4.37లక్షల అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. విద్యుత్ సర్వీసుల తనిఖీలు భారత విద్యుత్ చట్టానికి లోబడి ఉంటాయన్నారు. వినియోగదారులందరూ వారి ఆవరణలో ఉండే విద్యుత్ మీటర్లకు తప్పనిసరిగా సీలు ఉండేటట్లు నిర్ధారించుకోవాలని, ఒకవేళ సీలు లేకపోయినా, తుప్పు పట్టి ఊడిపోయినా వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. ఏ ప్రాంతంలో అయినా విద్యుత్ అధికారుల తనిఖీల్లో సీలు లేకపోవుట, ఉద్దేశపూర్వకంగా వాటిని తొలగించుట, గాట్లు పెట్టుట వంటివి గమనించినట్లయితే విద్యుత్ సౌర్యంగా నిర్ధారించి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. భారత విద్యుత్ చట్టం సెక్షన్ 135 ప్రకారం పని చేయని మీటర్ నుండి విద్యుత్తు వాడుకున్నా, ఉండవలసిన మీటరుకు బదులు వేరే మీటర్ పెట్టి సీలు లేకపోయినా విద్యుత్ సౌర్యం నిర్ధారణ అయినట్లే భావించబడుతుందని తెలిపారు. మొదటిసారి తప్పిదానికి కాంపౌంటింగ్ పద్ధతిలో అపరాధ రుసుము చెల్లించినా కేసు నుండి విడిచిపెట్టడం జరుగుతుందని, రెండవసారి తప్పిదానికి అరెస్టు చేసి రిమాండ్కు పంపి కఠినంగా వ్యవహరిస్తారని తెలిపారు. అపరాధ రుసుం చెల్లించలేని పరిస్థితుల్లో రెవిన్యూ రికవరీ చట్టం ఉపయోగించి ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందన్నారు. మొదటిసారి తప్పదానికి మూడు రెట్లు రెండవసారి తప్పిదానికి ఆరు రెట్లు జరిమానా విధించే అవకాశం విద్యుత్ చట్టంలో ఉన్నట్లు తెలిపారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమని, విద్యుత్ చౌర్యం పై ఫిర్యాదులను పూర్తి వివరాలతో 94408 12263, 94408 12360 నెంబర్లకు నేరుగా గాని లేదా వాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చునని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని తెలిపారు. ఈ దాడుల్లో ఆపరేషన్ విభాగ డి ఈ ఈ జి. సురేష్ బాబు, డీపీఈ (విజిలెన్స్)డీ ఈ ఈ లు కే రవికుమార్, ఎన్ మల్లిఖార్జున ప్రసాద్, ఆపరేషన్ విభాగ ఏఈ జి మల్లిఖార్జున, డీపీఈ (విజిలెన్స్) ఏఈఈ లు కే కోటేశ్వరరావు, ఎం సతీష్ కుమార్, యు శివశంకర్ లతో పాటు ఆపరేషన్ డీఈఈ అండ్ ఏ ఈ ఈలు పాల్గొన్నారు.